క్లుప్తంగా

సభను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ అర్బన్: నేడు ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనున్న బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.రాజవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎల్లి మల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శశివర్ధన్ రెడ్డి, పట్టణ కార్యదర్శి చిట్టిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

కొత్తగూడ/డోర్నకల్/నెల్లికుదురు/గార్ల: ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం తహసీల్దార్లు పరిశీలించారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు లిస్టులో తప్పు, ఒప్పులను సరి చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నమోదు కేంద్రానికి వచ్చే వారికి తగిన సమాచారం ఇవ్వాలని బీఎల్ఓలకు సూచించారు. తహసీల్దార్లు రమాదేవి, నాగభవాని, రాజు, గార్ల డీటీ సుధాకర్ ఉన్నారు.

డ్రోన్‌తో పిచికారీ



కేసముద్రం: వ్యవసాయరంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ వెంకన్న అన్నారు. శనివారం కేసముద్రంవిలేజ్‌లో లక్కాకుల సత్యనారాయణ అనే రైతు వరిపంటలో డ్రోన్ స్ప్రేయర్ ద్వారా మందు పిచికారీ చేశారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



పెద్దవంగర: మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పాడిశెట్టి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొడకంటి యాకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా ధరావత్ మోతీరాం, ప్రధాన కార్యదర్శిగా బీసు నాగరాజు, కోశాధికారిగా దాసరి సంపత్, సహాయ కార్యదర్శిగా నిమ్మల రామయ్య, సలహాదారుడిగా పాడిశెట్టి మల్లయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా పాడిశెట్టి యాకయ్య, ఎస్టీ సెల్ ధరావత్ విజేందర్, ఎస్సీ సెల్ గంగారపు వీరమల్లు, మైనార్టీ సెల్ షేక్ అన్వర్, కిసాన్ సెల్ కుర్ర జంపయ్య, మహిళా అధ్యక్షురాలిగా మడిపెద్ది మల్లమ్మ, బీసీసెల్ ఉపాధ్యక్షుడిగా కాలేరు వీరభద్ర స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి



కేసముద్రం: కేసముద్రంవిలేజ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా పోలెపల్లి వెంకట్‌రెడ్డి మేకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కేసముద్రంవిలేజ్‌లో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుండు గోపాల్, ఉపాధ్యక్షులుగా కత్తెరశాల శ్రీనివాస్, సారంగం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, సహాయ కార్యదర్శి కొమ్ము వెంకన్న, కిషన్ ఎన్నిక కాగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నమాల మహేందర్ ఎన్నికయ్యారు.

మాక్ పోలింగ్

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇమాముద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ జావిద్ భాషా, కెరియర్ కౌన్సిలర్ శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ విభాగం సీవైఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం పాఠశాల ఇన్‌చార్జ్‌కి వినతిపత్రం అందజేశారు. శరత్, రాజేందర్ పాల్గొన్నారు.

కళాశాల ఏర్పాటు చేయాలి

డోర్నకల్: డోర్నకల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం ఈనెల 29 నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు సింహాద్రి, దివ్య, స్వప్న, అరుణ్, వినయ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

స్వర్ణ భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. మనం నాటిన ప్రతి మొక్క వృక్షంగా మారినప్పుడే రాష్ట్రం హరిత తెలంగాణగా మారుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



డోర్నకల్: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న



కురవి: గుండ్రాతిమడుగులో మొక్క నాటుతున్న జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి



దంతాలపల్లి: రామానుజాపురంలో ఎంపీపీ ఉమా మల్లారెడ్డి



మరిపెడ రూరల్: గిరిపురంలో మొక్క నాటుతున్న ఎంపీపీ అరుణ



తొర్రూరు రూరల్: మడిపెల్లిలో మొక్క నాటుతున్న ఎంపీపీ అంజయ్య



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి హైస్కూల్లో..



తొర్రూరు: మొక్క నాటుతున్న చైర్మన్, కమిషనర్



నర్సింహులపేట: లోక్యాతండాలో ఎంపీపీ సుశీల



మరిపెడ: మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ సింధూర

ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించాలి

నెల్లికుదురు: జనాభాలో ఎక్కువ శాతం ఉన్న ముదిరాజ్‌లను రాజకీయంగా దూరం పెడుతూ విస్మరిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభల యూత్ మండల అధ్యక్షుడు దుస్స యాకయ్య కేసీఆర్ ప్రభుత్వం మండిపడాడు. శనివారం మాట్లాడుతూ.. ముదిరాజ్‌లకు చట్ట సభల్లో ప్రధాన్యత కల్పించాలన్నారు.

సభ్యత్వ నమోదు

పెద్దవంగర: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ టీఎస్ ముందుంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ప్రభాకర్‌రెడ్డి, సోమయ్య, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కు అందజేత

మరిపెడ: మరిపెడలో కుల వృత్తుల వారికి ప్రభుత్వం అందించిన రూ. లక్ష చెక్కును ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుగులోతు అరుణ వీరారం గ్రామానికి చెందిన మునేష్ అనే వ్యక్తికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధన్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలి

నెహ్రూసెంటర్: స్వచ్ఛ భారత్ మిషన్ 2014 పథకంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న కొంత మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటని, బిల్లులు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి శనివారం డిమాండ్ చేశారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం కేసముద్రంవిలేజ్‌లో గల పెద్దచెరువులో ఉచిత చేపపిల్లలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముందుగా అమీరుద్దీన్ బాబా దర్గా షరీఫ్‌లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, తహసీల్దార్ నరేష్, మండల అధ్యక్షుడు ఎండి.నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేసముద్రంవిలేజ్ పెద్దచెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

గొర్రెల పంపిణీ

గూడూరు: తెలంగాణ ఏర్పాటు తరువాత ఏర్పడిన బీఆర్ఎస్‌ను, సీఎం కేసీఆర్ పాలనను ఆదరించి రాబోయే ఎన్నికల్లో తిరిగి పట్టం కట్టాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని కొల్లాపురంలో శనివారం గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటక్రిష్ణారెడ్డి, ఎంపీపీ సుజతమోతీలాల్, సర్పంచ్ సుధాకర్‌రావు, యాకయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కురవి: మండలంలోని నేరడలోని మోడల్ స్కూల్‌లో బాటనీ సబ్జెక్టు బోధించేందుకు పోస్టు ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్.అరుణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాత్కాలిక పద్ధతిలో బోధించుటకు 9, 10వ తరగతికి బయాలాజికల్ సైన్స్, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో బాటనీ సబ్జెక్టులను బోధించుటకు ఎంఎస్సీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో 28వ తేదీ సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 29న తేదీన డెమో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టై, బెల్టుల అందజేత

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఉత్తర తండా గ్రామంలోని ఎంపీపీఎస్ విద్యార్థులకు ఉపాధ్యాయుడు అంకటి వెంకటేశ్వర్లు శనివారం టై, బెల్టులు అందజేశాడు. తన తండ్రి పాపయ్య జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు హెచ్ఎం సజ్జనము విద్యాసాగర్ తెలిపాడు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

● ఎమ్మెల్యే ఈటల రాజేందర్

మహబూబాబాద్: నోటిఫికేషన్ రద్దు చేసి సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రచార, ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం ఈటల రాజేందర్ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ పద్ధతిని తొలగించి ప్రతి కార్మికుడిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఏఎన్ఎంల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని, కాని లేనట్లు చూపించడం దారుణమన్నారు. నోటిఫికేషన్ రద్దు చేసి సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రేషపల్లి నవీన్, నర్రా శ్రావణ్, నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్, యాప సీతయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలకు హాజరు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని గుండాల గడ్డ తండా గ్రామంలో బొడ్రాయి, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలకు ఈటల రాజేందర్ హాజరై బొడ్రాయి, హనుమాన్ స్వాములను దర్శించుకున్నారు.



మహబూబాబాద్: సెకండ్ ఏఎన్ఎంలకు సంఘీభావం తెలుపుతున్న ఈటల రాజేందర్

సన్మానం

దంతాలపల్లి: ఎమ్మెల్యే ప్రభాస్ యోజనలో భాగంగా ఒడిషా రాష్ట్రం సరస్కోనా శాసన సభ్యులు బుధన్ ముర్ము‌ను ఈటెల రాజేందర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్, దళిత మోర్చా దంతాలపల్లి మండల అధ్యక్షుడు తూర్పాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పాలకుర్తి అభివృద్ధి



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

తొర్రూరు: కాంగ్రెస్‌తోనే పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎన్నారై, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో శనివారం కాంగ్రెస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై భారీ వాహన ర్యాలీ చేపట్టారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులను అభివృద్ధి పర్చాలనే సంకల్పంతో సొంత ఖర్చుతో మండలంలోని గుర్తూరులో 70 ఎకరాలు కొనుగోలు చేసి దానిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అదే గ్రామంలో 200 ఎకరాలు కొనుగోలు చేసిన మంత్రి ఎర్రబెల్లి 7ఎకరాలైనా నియోజకవర్గ ప్రజల కోసం కేటాయించాడా అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే ఎన్నారైల దగ్గర ఎర్రబెల్లి వాలిపోతాడని, తన స్వలాభం కోసం ఎన్నారైల దగ్గర డబ్బులు దండుకుంటున్నాడన్నారు. ఒక్క అవకాశమిస్తే పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, హామ్యానాయక్, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, సధాకర్ పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

మహబూబాబాద్ అర్బన్: యంగ్‌మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసీఏ) జిల్లా కార్యదర్శి బొడ్డు సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బజారు ఫారెస్టు ఆఫీస్ సెంటర్‌లో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 12 మంది విద్యార్థులకు రూ.1,116 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు లివింగ్ వాటర్, యూత్ అధ్యక్షులు జన్ను మహేందర్, వైఎంసీఏ జిల్లా కార్యదర్శి బొడ్డు సుధాకర్, యూత్ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి శశికర్, బిషప్ తిమోతి, నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని శ్రీ వివేకవర్ధినీ హైస్కూల్‌లో మదర్ థెరిస్సా జయంతిని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్ల: మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని మండలంలోని పాస్టర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సీహెచ్‌సీలో రోగులకు ఎస్సై బానోత్ వెంకన్న చేతుల మీదుగా పాలు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వినీల్‌రెడ్డి, పాస్టర్లు పాల్, ఇసాక్, జాన్‌పాల్, జోసెఫ్, థామస్, తిమోతి పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: కేక్ కట్ చేస్తున్న వైఎంసీఏ నాయకులు

డోర్నకల్: స్థానిక సాయినగర్‌లో మాజీ రైల్వే ఉద్యోగి మత్తయ్య ఆధ్వర్యంలో థెరిస్సా జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ పోటు జనార్దన్ తదితరులు మదర్ థెరిస్సా చిత్రపటానికి పాలాభిషేకం చేసి మొక్క నాటారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మన అశోక్‌కుమార్, మారబోయిన రాంభద్రం పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్, కాంగ్రెస్ ఉచ్చులో పడొద్దు’



మాట్లాడుతున్న మహేష్

పెద్దవంగర: ప్రజల దీవెనలతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజవర్గంలో బీజేపీ గెలుస్తుందని, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మాయ మాటలు నమ్మి వారి ఉచ్చులో పడొద్దని కర్నాటక ఎమ్మెల్యే మహేష్ తెంగినకై, రాష్ట్ర సీనియర్ నాయకులు కుందూరు గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ ర్యామోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, ఎంపీటీసీ ఝాన్సీరవి, మండల ప్రధాన కార్యదర్శి ముఖేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటినుంచి రైల్వేగేటు మూసివేత

గార్ల: మండలం లోని పోచారం రైల్వేగేటు మరమ్మతుల దృష్ట్యా నేటి నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పట్టపగలే చోరీ

దంతాలపల్లి: మండలంలోని కూన వెంకన్న శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న రూ.20వేలు చోరీ జరిగినట్లు గుర్తించాడు. వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

ఆయుర్వేదాన్ని అనుసరించాలి

తొర్రూరు: ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానాన్ని అందరూ అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీంద్ర అన్నారు. డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్‌లో ఆయుష్ శాఖ, వందేమాతరం ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు సువర్ణ ప్రాశన బంగారు చుక్కలను వేశారు. కార్యక్రమంలో వైష్ణవ ఠాకూర ఫౌండేషన్ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఆయుర్వేద వైద్యులు పాల్గొన్నారు.

ఎంజీఎంకు తరలింపు

దంతాలపల్లి: మండలంలోని రామానుజాపురం గ్రామంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన ధర్మారపు కార్తీక్‌ను తట్టువ్యాధి అనుమానంతో దంతాలపల్లి ప్రాథమిక వైద్యులు చైతన్య శనివారం వరంగల్‌లోని ఎంజీఎంకు నమోదు చేశారు.

ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు

కేసముద్రం: నర్సంపేట, పాలకుర్తి నియోజకవర్గాలకుగాను ఎమ్మెల్యే టికెట్ కోరుతూ శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు కేసముద్రంవిలేజ్‌కి చెందిన పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ తెలిపారు.

పారిశుద్ధ్య కిట్ల పంపిణీ

కొత్తగూడ: బోధకాలు వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అందించే ఉచిత పారిశుద్ధ్య కిట్లను ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలత, డీఎంహెచ్‌ఓ అంబరీష్, శ్రీనివాస్, డాక్టర్లు మురళి, శివప్రసాద్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని మల్లాయికుంట శ్మశాన వాటిక సమీపంలో సమాచారం మేరకు నిల్వ చేసిన నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు ఎస్సై సంతోష్‌రావు తెలిపాడు. నిందితులు తప్పించుకున్నారని, ఘటనా స్థలంలో ఏడున్నర క్వింటాళ్ల నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

గార్ల: ‘పుట్టకోటలో తాగునీటి ఎద్దడి – దెబ్బతిన్న రోడ్లు‘ అనే శీర్షికన గత 2రోజుల క్రితం ‘సాక్షి’ దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. శనివారం మిషన్ భగీరథ ఏఈ వసుంధర ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ చాంద్‌మల్ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నర్సింహులపేట: మహబూబాబాద్ మండలంలోని సింగారానికి చెందిన గుగులోతు భోజ్యా, జ్ఞానా మండలంలోని పెద్దనాగారానికి మిరప నారు కోసం వెళ్లి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా, బంజర క్రాస్ రోడ్డు వద్ద ప్రభాకర్‌రెడ్డికి చెందిన ట్రాక్టర్, బైక్ ఢీకొన్నాయి. భోజ్యాకు, జ్ఞానాకు గాయాలు కాగా వారిని 108లో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

నర్సింహులపేట: మిరపలో సస్యరక్షణ చర్యలు పాటించాలని ఏఈఓ రామకృష్ణ తెలిపారు. శనివారం పంటల పరిశీలనలో భాగంగా పత్తి, మిరప, వరి పంటలను పరిశీలించారు. మిరపలో తెల్ల దోమ, పచ్చ దోమ, తామర పురుగుల నివారణకు అక్టరా 400 గ్రాములను ఎకరాకు 200లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. గొట్టం రోగం నివారణకు బైఫెంత్రిన్ 320 ఎంఎల్‌ను స్ప్రే చేయాలన్నారు.

డ్రంకన్ డ్రైవ్


గార్ల: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వ్యక్తిపై నమోదు చేసినట్లు సీఐ బాబూరావు తెలిపాడు. శనివారం రాత్రి మండలంలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు, లైసెన్స్ లేని 10మంది ద్విచక్రవాహనదారులకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, కానిస్టేబుళ్లు మంగీలాల్, శ్రీను పాల్గొన్నారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు



కురవి: మండల కేంద్రానికి చెందిన తిప్పర్తి రమక్క అనే యువతి కనిపించడంలేదని కురవి ఎస్సై బి.గోపి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తిప్పర్తి రమక్క, తిప్పర్తి భవాని అక్కాచెల్లెల్లు ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. మానసిక దివ్యాంగురాలైన రమక్క రోజు మాదిరిగా ఈనెల 17వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. చెల్లెలు భవాని ఆలయ పరిసరాల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

ఇళ్లస్థలాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం



కురవి: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం శివారులో పేదలు వేసుకున్న గుడిసెల వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను పేదలకు ఇవ్వడంలేదన్నారు. ఈనెల 28న మండల కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్నం రాజన్న, పోగుల శ్రీనివాస్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, అప్పాల వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలి

డోర్నకల్: ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను ఉల్లంగించిన ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలని పీఆర్‌టీయూ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, టీపీటీఎస్ సంఘ బాధ్యులు డిమాండ్ చేశారు. అమ్మపాలెం పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మిప్రసాద్ ఎలాంటి అనుమతి లేకుండా కన్నెగుండ్ల పాఠశాలలో విధులు నిర్వహిస్తుండడంపై శనివారం ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా కన్నెగుండ్ల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మిప్రసాద్‌పై చర్య తీసుకోవాలని కోరారు. ఉయ్యాలవాడ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పూల్‌రాజ్ ప్రస్తుతం మోద్గులగూడెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని, పూల్‌రాజ్‌ను వెంటనే చిలుకోడు పాఠశాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు తలారి విద్యాసాగర్, టీపీటీఎఫ్ అధ్యక్షులు తోట రమేష్, జిల్లా నాయకులు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.